**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 04.03.2017.**

## <u>చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు మరియు రిటైర్ అయిన హోంగార్డులకు నగరంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల ఆర్థిక సహాయం</u>

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన/పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన/ పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా తమ విన్నపములను పై అధికారులకు విన్నవించగా వెంటనే నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతంసవాంగ్ ఐ.పి.ఎస్ గారు సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో సి.యం.యస్.లో విధులు నిర్వహిస్తూ 17.11.2016న అనారోగ్యంతో మృతి చెందిన జి.బెనర్జీ (హెచ్.జి. 155) సతీమణి శ్రీమతి దుర్గకి రూ.4,10,400/-లకు మరియు ది.31.07.2016న మాచవం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ రిటైర్ అయిన కె.శ్యాంబాబు (హెచ్.జి. 89) వారికి చెక్కు రూపంలో నగదును పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారితో పాటు, జాయింట్ సి.పి. శ్రీ హరికుమార్ ఐ.పి.యస్. గారు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐ.పి.యస్. గారు, శ్రీ పాలరాజు ఐ.పి.యస్. గారు, క్రాంతిరాణా టాటా ఐ.పి.యస్.గారు, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు, డి.ఎస్.పి. శ్రీ సి.హెచ్. రామకృష్ణగారు, హోంగార్డ్స్ ఆర్.ఐ. శ్రీ రామకృష్ణ గారు మరియు హోంగార్డు అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ వి. శేషాచార్యులు మరియు కార్యవర్గ తదితరులు పాల్గొన్నారు.

-- xx --